# 41

# యుద్ధం కొనసాగుతునే ఉంది!

## (12:6, 13-17)

యుద్ధం జరుగుతునే ఉంది: గుండ్లు పేల్చబడుతున్నాయి, బాంబులు ప్రేలుతున్నాయి, వాతావరణం మృత్యు వాసనతో నింపబడింది. తటాలున సివిల్ డ్రస్‌లో ఒక వ్యక్తి దృశ్యంలోనికి నడుచుకొంటూ వచ్చాడు. అతడు వార్తాపత్రికను చదవడంలో మునిగి పోయాడు. తన పరిసర పరిస్థితిని ఎరుగనివాడై బద్ధకంగా యుద్ధ భూమికి అడ్డంగా తిరుగులాడుతూ పోరు జోరుగా జరుగుతున్న దాని మధ్యకు వెళ్లుతున్నాడు. ఏమి సంభవిస్తుందో అతడు ఎరుగనట్టయితే, అతడు నాశనమయ్యినట్టే. ఆలాటి సంభవమొకటి నీవు చూచియున్నట్టయితే, "అక్కడ పోరు జరుగుతుంది, నీకు తెలుసా?" అని మనం తప్పక కేకలు వేస్తాం. బహు భయంకరమైన సంఘర్షణ మధ్య వారున్న సంగతి ఎరుగకయే అనేకమంది ప్రజలు జీవితం గుండా నడిచిపోతున్నారు. యుద్ధమేతై కేవలం "దేహమును మాత్రమే చంపగలదు" (మత్తయి 10:28) అంతకంటే ఎంతో ఎక్కువైన పరిణామాలకు దారితీసే స్థితిగుండా జనులు వెళ్లుతున్నారు.

"విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము" (1 తిమోతి 6:12), "క్రీస్తుయేసుయొక్క మంచి సైనికునివలె నాతో కూడ శ్రమను అనుభవించు" (2 తిమోతి 2:3) అని పౌలు తిమోతిని హెచ్చరించాడు. "ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము" అని అతడు ఎఫెసీయులకు తెలియజేశాడు (ఎఫెసీయులకు 6:12). ప్రకటన గ్రంథం 12:13-17 మనం చేస్తున్న యుద్ధాన్ని తెలుపుతుంది. "... ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారైన ఆమె సంతానములో శేషించినవారితో యుద్ధము చేయుటకై బయలువెడలి ..." (12:17).

మన గత పాఠంలో, 12:7-12నందు "గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టి ..." సాతాను ఓడింపబడినట్టు చర్చించుకున్నాం (11 వ.). వాని ఓటమిలో, "ఆ ఘటసర్పము భూమిమీద పడద్రోయబడినట్టును" (9 వ.): వాని అధికారానికి హద్దులు నియమింపబడినట్టును చూచాం. ప్రత్యేకించి, సహోదరులమీద నేరం మోపే శక్తిని వాడు కోల్పోయాడు. అపవాది యొక్క అపజయం వాని స్వభావంమీద ఎట్టి ప్రభావాన్ని కనుపరచుతుందో ఈ పాఠం చెప్పుతుంది. దేవుని ప్రజలమీద మానని అపవాది యుద్ధాన్ని యిది వివరించుతుంది. వ్యక్తిగతమైన స్థాయిలో, సాతాను నిన్ను ఎందుకు ద్వేషిస్తున్నాడో, నిన్ను నాశనం చేయ యత్నిస్తున్నాడో ఈ స్టడీ తేటపరచుతోంది. వాని దాడుల మధ్య ఎలా సజీవంగా

నిలిచియుండాలో కూడ యిది తెలుపుతుంది.

## అపవాది ఎన్నడూ గెలుపొందలేని పోరు (12:6, 13-16)

అపవాది ఎన్నడూ గెలుపొందలేని పోరుతో ఈ లేఖన భాగము ఆరంభమౌతుంది.

**హింసించడం (13 వ.)**

"ఆ ఘటసర్పము తాను భూమిమీద పడద్రోయబడియుండుట చూచి, ఆ మగ శిశువును కనిన స్త్రీని హింసించెను" (13 వ.). (పేజీ 201 చూడు.) గత పాఠంలో, పాత, క్రొత్త నిబంధనలలోని ప్రజలను – రెండు నిబంధనలలో ఉన్న దేవుని ప్రజలకు ఆ స్త్రీ ప్రాతినిధ్యమిస్తుందని మనం అనుకున్నాం.[1] 12వ అధ్యాయం మొదటి భాగంలో, ఆ స్త్రీ శరీర సంబంధమైన ఇశ్రాయేలు. ఆ అధ్యాయంలోని తరువాత భాగంలో, ఆ స్త్రీ ఆత్మసంబంధమైన ఇశ్రాయేలు – మరోవిధంగా చెప్పాలంటే, సంఘం. ఈ విధంగా 13వ వచనం అపవాది సంఘాన్ని హింసిస్తున్నట్లు స్థిరం చేయబడింది. హింస యోహాను కాలంలోనే ఆరంభమయ్యింది కాని అది యింకా కఠిన రూపం దాల్చబోతుంది (2:10, 13; 3:10; 6:9–11).[2]

**కాపుదల (6, 14–16 వచనాలు)**

12:1–4 వైపు తిరిగి చూచి, ఘటసర్పము యొక్కయు స్త్రీ యొక్కయు పరిమాణము, బలముల సంబంధాలను రివ్యూ చేయి. ఘోర రూపముగల ఆ ఘటసర్పము యొక్క దాడిని తట్టుకోగలగడానికి, స్వయంగా ఆ స్త్రీకి ఏ విధమైన నిరీక్షణయు లేదు. అప్పుడు దేవుడు జోక్యం పుచ్చుకున్నాడు. 6వ వచనాన్ని మనం యింతకు ముందే చూచాం. "ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను; ... దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుంచెను." 14వ వచనం మరికొన్ని వివరాలను చేర్చుతోంది: "అందువలన ఆమె ఆరణ్యములో ఉన్న తన చోటికి ఎగురునట్లు గొప్ప పక్షిరాజు రెక్కలు రెండు ఆమెకు ఇయ్యబడెను. అచ్చట ఆ సర్పముఖమును చూడకుండ ఆమె ఒక కాలము కాలములు అర్ధకాలము పోషింపబడును."

12వ అధ్యాయంలో కొన్ని అసాధారణమైన పటముల గాథలున్నాయి. ఇది వాటిలో ఒకటి. కొంచెంసేపు, గర్భిణీ స్త్రీ స్థానంలో నిన్ను పెట్టుకొని ఆలోచించు. నీవు శిశువును ప్రసవించే వేదనలో వుంటే, ఘటసర్పము ఆ శిశువును మ్రింగ పొంచియుంది, మేఘాల్లో గుండా పరలోకానికి ఆ శిశువు దూసుకొనిపోయింది. దానితో మహోద్రేకియైన ఘటసర్పము నీమీదికి మళ్లింది. దాని అనేక తలలు ముందుకు వెనుకకు తిప్పుతూ, దాని అనేకములైన కన్నులు నీ మీదనే నిగా పెట్టుకొని, పాము నాలుకలు అటూ యిటూ ఆడుతూ ఉండగా, ఆ జంతువు ప్రసన్నత యొక్క చెడు కంపు, దాని శ్వాస యొక్క వెచ్చదనం నీవు ఫీలయ్యేంత సమీపానికి మెల్ల మెల్లగా చేరుకుందనుకో. అలసట చెందిన

నిస్సహాయ స్థితిలో తప్పించుకొనే అవకాశం నీకు ఎక్కడనుండి వస్తుంది?

అప్పుడు, ఒక ఆశ్చర్య కార్యం జరిగింది: నీ భుజ స్కంధముల మధ్య గిలిగింతల సెన్‌సేషన్ కలిగింది. నీ వెనుకనుండి రెక్కలు పుట్టుకొస్తున్నట్టు తిరిగి చూచావు: పక్షిరాజు రెక్కలవంటి బలీయమైనవియు మిక్కిలి గొప్పవియునైన రెక్కలు నీకు వచ్చాయి! అప్పటికప్పుడు, నీ వీపుపైనున్న కండరాలను కదిలించావు, రెక్కలు తెరుచుకున్నాయి. కండరాలను సల్లిచ్చావు రెక్కలు ముడుచుకున్నాయి. ఆ సమయంలో వికారమైన ఆ గొప్ప జంతువు లేచింది. వెంటనే నీవు రెక్కలు చాపి పైకి లేచిపోయావు. ఒక్క క్షణంసేపు, నీవు వాని (వశంలో) చే జిక్కేలా పడిపోతావని తలంచావు, కాని నీవు ఎగురనారంభించావు! నక్షత్రాల్లో మూడవ భాగాన్ని ఈడ్చి పడవేసినట్టు, ఆ ఘటసర్పము తన తోకతో ఆకాశమున కెగురు నిన్ను నేల కూల్చ ప్రయత్నించింది (12:4), వానికి అందకుండా నీవు యింకా పైకి లేచావు. అప్పుడు, కొంత దూరం వెళ్లాక, క్షేమకరమైన ఒక చోటును నీవు కనుగొన్నావు. నీ నూతనమైన రెక్కలను కొట్టుకుంటూ, ఆ ఆశ్రయ స్థానానికి నీవు దిగావు. దేవుని కాపుదల పోషణను చిత్రించడానికి యిది ఆకర్షణీయంగా కన్పించే లేఖన భాగం కాదా?

ప్రకటనలోని సింబాలిజంలోని ఎక్కువ భాగం, ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులను విడిపించిన పదజాలంనుండి 14వ వచనపు పదాలు సేకరించబడ్డాయి.[3] ఆ విడుదలను సూచిస్తూ, దేవుడు ఇశ్రాయేలీయులకు యిలా తెలిపాడు, "–నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును *గద్ద* రెక్కలమీద మోసి నా యొద్దకు మిమ్ము నెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి" (నిర్గమకాండము 19:4).[4] "గద్ద రెక్కల మీద" దేవుడు తన ప్రజలను మోసికొనినప్పుడు, ఆయన వారిని అరణ్యములోనికి తోడుకొని వచ్చాడు (కీర్తనలు 78:52) – తన కొరకు సిద్ధపరచబడిన అరణ్యములోనికి స్త్రీ తప్పించుకొని పోయినట్టే.

యూదుల అరణ్య ప్రయాణములతో ఎరుకైన వారి మనస్సులు, "అరణ్యము" అనే పదం విన్నప్పుడు, ఆ జ్ఞాపకాలతో పొర్లిపారుతూ ఉండేయి. నిర్గమముతో సంబంధించిన అరణ్యాన్ని రివ్యూ చేయడానికి కొంత సమయం తీసికో:[5] (1) అది నివసించడానికి సులభమైన (సుఖమైన) స్థలం కాదు. అది బహుగా ఎండినదై మండు గాడ్పులతో కూడినదై, విషపూరితమైన జీవులతో కూడినదైయుంది. (2) ఏదియెలాగున్నా, అరణ్యంలో, ఐగుప్తు బానిసత్వంనుండి స్వతంత్రులై ఉన్నారు. (3) అక్కడ దేవుడు వారిని అగ్ని స్తంభములో ఉండి తమ శత్రువులనుండి కాపాడియున్నాడు (హోషేయ 13:5 చూడు). (4) దాని విశేషమైన సంగతి, దేవుడు వారిని అక్కడ "పోషించాడు": అనుదినము ఆయన వారికి ఆకాశమునుండి మన్నా కురిపించాడు (నిర్గమకాండము 16:4), ఆయా సమయాల్లో పూరేడు పిట్టలను వారికి యిచ్చాడు. అవసరమైనప్పుడు నీళ్లను దయచేశాడు. (5) అరణ్యము ప్రయాణము యొక్క అంతమైయుండనుద్దేశింపబడలేదు; వాగ్దాన భూమికి వెళ్లడానికి అది కేవలం ఉపక్రమము మాత్రమే.

ఈ అరణ్యానికిని, 12వ అధ్యాయపు అరణ్యానికిని మధ్య సమాంతరములున్నాయి: (1) తాను అరణ్యంలో ఉన్నంత మాత్రానే ఆ స్త్రీ సమస్యలు అంతం కాలేదు. "ఆమె ఒక కాలము కాలములు అర్ధ కాలము"[6] అక్కడ ఉంటుందని 14వ వచనం నొక్కి చెప్తుంది.

అయితే, 6వ వచనం ఎక్కువ ఎరుకైన ప్రయోగాన్ని వాడుతుంది, "వెయ్యిన్ని రెండువందల అరువది దినములు." ఈ రెండు రూప చిత్రాలు $3^1/_2$ సంవత్సరాలకును, "$3^1/_2$" సంవత్సరాల చిత్రం శోధన, కష్టము, పరీక్షతో కూడినట్టును నొక్కి చెప్పాం.[7] ఆ స్త్రీ అరణ్యములో ఉన్నప్పటికిని, ఘటసర్పము ఆమెను నశింపజేయ ప్రయత్నించింది (15 వ.). (2) అయినా, ఆరణ్యములో, ఆ స్త్రీ స్వతంత్రంగా ఉంది. ఘటసర్పము యొక్క ఆధిపత్యంనుండి స్వతంత్రముగా ఉంది (12:9-11). 14వ వచనం, "ఆమె సర్పము యొక్క అందుబాటులో లేకయుంది" అని NIV అంటుంది. (3) అరణ్యము "దేవునిచే ఏర్పరచబడిన స్థలం" (6 వ.); దేవుడు ఆమెకు సహాయం చేయగల స్థలం. (4) అరణ్యము పోషణ స్థలమని 6, 14 వచనాలు నొక్కి చెప్పుతున్నాయి: $3^1/_2$ సంవత్సరాలు శోధన, కష్టము, పరీక్ష కాలంలో, దేవుడు ఆమెను కాపాడతాడు. (5) ఇదంతయు పరలోకపు వాగ్దాన భూమిలో ప్రవేశించడానికి సిద్ధపాటైయున్నది. అక్కడ "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు" (21:4ఎ).

ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోడానికి సంబంధించి, హింస లేక మరణమునుండి తప్పించుకొనడానికి క్రైస్తవులు పారిపోయిన ప్రత్యేక సందర్భాలను సూచించడానికి వ్యాఖ్యానకర్తలు పూనుకున్నారు. రోమా సైన్యము యెరూషలేమును నాశనం చేయు చుండగా, యొర్దాను దాటి ప్రాచీన పెల్లకు పారిపోయారని అనేకులు ప్రాస్తవించారు. సమాధుల గోతులు, గుహలు, భూమిపై దాట శక్యము కాని స్థలాలకు వెళ్లి ఆశ్రయించినట్టు యితరులు సూచిస్తుంటారు.

ఆత్మసంబంధమైన వర్తింపు బహు తగినదైయుండవచ్చు: నీవు క్రైస్తవుడవై యున్నట్టయితే, నీవు నివసించే భౌగోళిక స్థితి ఏలాటిదైనా, "నీ జీవము క్రీస్తునందు దేవుని యొద్ద దాచబడియుంది" (కొలొస్సయులకు 3:3). "క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదము" నీకు అనుగ్రహింపబడియుంది (ఎఫెసీయులకు 1:3). "దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీయులకు 4:19). ప్రకటన అంతటిలో బోధింపబడుతున్న అరణ్యము యొక్క సింబాలిజం అమలులో ఉంది: తనవారిని[8] దేవుడు లక్ష్యపెట్టి, వారికి ప్రత్యేకమైన పోషణను యిస్తాడు.

ఆ స్త్రీ ఎగిరిపోయిందనగానే, సాతాను ఆమెను విడిచిపెట్టిందని దాని అర్థం కాదు. ఎవరిని గూర్చియైనా మంచియే చెప్పగల ఒక స్త్రీని గూర్చి నేను చదివాను. ఒక ముసలి అయోగ్యుని గూర్చి ఆమె ఎక్కువగా పెనుగులాడి, కడకు అతడు ఈలకొట్టగలడు అని చెప్పింది. అపవాదిని గూర్చి మంచి ఏదైనా చెప్పమని ఒకడు ఆమెను ఒకనాడు సవాలు చేశాడు. ఆమె ఆలోచించింది, ఆలోచించింది, చివరకు, "అతడు పట్టువీడనివాడు" అని చెప్పిందట! సాతాను నిజంగానే పట్టువీడనివాడు – సంఘాన్ని హింసించడంలో వాడు పట్టువీడనివాడని 15వ వచనం చిత్రిస్తుంది: "కావున ఆ స్త్రీ, ప్రవాహమునకు కొట్టుకొని పోవలెనని ఆ సర్పము తన నోటినుండి నీళ్ల నదీప్రవాహముగా ఆమె వెనుక వెళ్లగ్రక్కెను … ."

ముందుగా చిత్రింపబడిన ఉద్రేకపూరితమైన వరుసను చూడ వెనుకకు తిరుగుదాం:

ఆ స్త్రీ ఎగిరిపోయిన తరువాత, ఆ ఘటసర్పము ఆమె వెంట త్వరపడి వెళ్లి, ఆమె ఎక్కడ దిగిందో చూచేవరకు దృష్టి ఆమెమీదనే నిలిపింది. వాడు ఆ చోటుకు వచ్చినప్పుడు, ఆమె ఉన్న చోటుకు ప్రవేశింపలేకయున్నట్టు కన్పించింది. అయినా అది వానిని ఆటంకపరచలేదు. లేక నిలుపుచేయలేకపోయింది. వానికి వేరొక ప్లానుంది: వరదతో పారగొట్టడం. తన విశాలమైన నోరు విప్పడం, గొప్ప అలగా నీటిని ప్రవాహంగా వదలడం వంటివాటిని ఊహించు.[9] నీటి ప్రవాహం ఎన్నడూ ఆగదన్నట్టు గోచరించింది. అది ఒక నది పొర్లివచ్చినట్టుంది.

నా కుటుంబం ఆస్ట్రేలియాలో నివసించినప్పుడు, (మా పిల్లలతోపాటు) ఒక గ్రూపు ఒక యిరుకైన కనుమలోని లోతైన పొదలో[10] ఒక రాత్రి గడిపారు. మా క్యాంపు స్థలానికి ఒకే మార్గం ఆ కనుమ యిరువైపుల ఉన్న దాదాపుగా తిన్ననైన (కొండనే) ఎక్కాలి. మేము క్యాంపు ఏర్పాటు చేయగా, దాని ఒడ్డున మొలిచిన ఎత్తయిన బంక చెట్లను చూచాను – ఆ నది పొర్లి ఆ చెట్టు చివరి భాగాల్లో చెత్త చుట్టుకొని ఉంది. అంటే ఆ కనుమ వరద వచ్చినప్పుడు నీటితో నింపబడిందని భయపడ్డాను. వెంటనే, మా క్యాంపు అంతా బురద నీరు గొప్ప గోడగా ఉన్నట్టు నేను ఊహించాను. ఏ ఎమర్జెన్సీ అయినా ఏర్పడితే, నా కుటుంబాన్ని నేను ఎలా తప్పిస్తానో అని ఆలోచించాను. ఆ రాత్రి నాకు ఎక్కువ నిద్ర పట్టలేదు. పెద్ద వరద వస్తుందనే అవకాశం బహు కలత చెందేదిగా ఉంటుంది.[11]

పాత నిబంధనలో దుష్టత్వము అలుముకొంటాన్ని వరదనీళ్లు ప్రవాహముగా వర్ణించబడింది (యోబు 27:20; కీర్తనలు 18:4; 32:6; 42:7; 69:1, 2, 15; 124:2–5; యెషయా 8:5–8). 12వ అధ్యాయంలోని వరద ప్రవాహం ఘటసర్పం నోటనుండి వచ్చినందున, ఆది క్రైస్తవులను బాధించడానికిని, నాశనం చేయడానికిని ఉద్దేశింపబడినట్టు ప్రాథమికంగా మనం తలంచవచ్చు:[12] వారి విషయమై చెప్పబడిన అబద్ధాలు వారి హింసకు హేతువయ్యింది. భయపెట్టే మాటలు వారిమీద ఒత్తిడి తెచ్చాయి, తప్పుడు మాటలు వారిని చెల్లాచెదురు అగుటకు చిత్రింపబడ్డాయి. మొదటి శతాబ్దంలో, సంఘానికి విరోధంగా అపవాది ఈ పద్ధతులను ఉపయోగించాడు, వాడు నేడు కూడ యింకను వాటిని ఉపయోగిస్తాడు. ప్రింటింగ్స్ ప్రెసుల్లోనుండి అబద్ధాలు వరదవలె పొర్లి వస్తున్నాయి. రేడియో, టి.వి. స్పీకర్స్, వేదికలమీదనుండి ప్రసంగించేవారినుండి, ప్రభువు సంఘాన్ని ముంచివేయడానికి వరదవలె పొర్లి పారజేస్తున్నారు.

ఘటసర్పము యొక్క విదితమైన శక్తిని మనం ఆలోచిస్తుండగా, "ఆ స్త్రీ ఎలా తప్పించుకొనగలదు?" అని తిరిగి మనం అడుగవచ్చు. మరోసారి, జవాబేమంటే, "ప్రభువు యొక్క సహాయముచేతనే." 16వ వచనం ఆయన జోక్యాన్ని తెలుపుతోంది: "భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి ఆ ఘటసర్పము, తన నోటనుండి గ్రక్కిన ప్రవాహమును మ్రింగివేసెను." ఈ పద ప్రయోగాలు నిర్గమకాండమునుండి మరి రెండు సంఘటనలను మనకు గుర్తు చేస్తాయి: దేవుడు ఇశ్రాయేలీయులను ఎర్ర సముద్రము గుండా నడిపించినప్పుడును (కీర్తనలు 66:6; KJV), భూమి తన నోరు తెరిచి దేవుని శత్రువులను మ్రింగివేసినప్పుడును (సంఖ్యాకాండము 16:31–33) (యిలా జరిగింది). ఈ దృశ్యాన్ని

నీ మనస్సులో చిత్రించుకో: స్త్రీ మీద పడడానికి నీరు గోడవలె నిలిచియుండడాన్ని చూడు. అంతలో భూ తలం వణకి, భూమి పెద్దగా నెరలు విడవడాన్ని చూడు. ఉద్రిక్తంతో కూడిన వరద నీళ్లు భూగర్భంలోనికి హాని కలిగించకుండనే సర్దుకొనడాన్ని చూడు. మరోసారి, నిశ్చయమైన వినాశనాన్ని స్త్రీ తప్పించుకుంది!

"భూమి" నీటి వరదను మ్రింగివేసిందనే వాస్తవానికి ప్రాముఖ్యతను కనుగొనడానికి రచయితలు పరిశోధించారు. "భూమి" ప్రకృతి క్రమానికి ప్రతిగా నిలిచినట్టును, ఈ లోకము తన ప్రజలను కాపాడునట్లు దేవుడు తన సృష్టిని ఈ లోకమందు అమర్చినట్టును కొందరు సలహా యిచ్చారు.[13] సహజ లోకము పాపముచే చెడిపోయినదనే వాస్తవాన్ని ఆలోచిస్తూ, పైగా నా శరీరం తరచుగా పొడువబడి, కరువబడి, నలుగగొట్టబడి, ప్రకృతి లోకంచేత విరువబడడాన్ని గూర్చి తలంచినప్పుడు, ఆలాటి భావంతో నేను ఏకీభవించ లేకున్నాను. "భూమి" అనేది "భూనివాసులను" సూచింప నిలిచిందని కొందరు తలంచుతారు. అయితే ఆ పదం ప్రకటన అంతటిలో అవిశ్వాసులను సూచించడానికి ఉపయోగింపబడింది. భూనివాసులు అపవాది అబద్ధాలను "మ్రింగివేస్తారనేది" వాస్తవమే, కాని యిది క్రైస్తవులకు ఎలా ప్రయోజనకరమైయుంటుందో చూడ కష్టమైయుంటుంది. సాతానుని అబద్ధాలను లోకం ఎంతగా అంగీకరిస్తుందో, అంత ఎక్కువగా అవిశ్వాసులు దేవుని ప్రజలను హింసపెట్టుతూ ఉంటారు.

ఎక్కువ సాధారణమైన వర్తింపు చేయవలసియుండవచ్చు: ఎదురు చూడకుండనే దేవుడు తన ప్రజల పక్షంగా జోక్యం పుచ్చుకునే ఉద్రేకం కలిగించే క్షణాలకు 16వ వచనం ఉదాహరణగా ఉంది. ఆలాటి ఒక సంఘటన క్రైస్తవులను ద్వేషించిన సౌలుకు దమస్కు మార్గములో జరిగింది. అప్పటికే సంఘం మీద సౌలు హింస అనే వరదను వదలిపెట్టాడు. ఆ వరద దాని ఉనికినే భయపెట్టింది. తాను చావక బ్రతికియుండగలదు? దానికి జవాబు "దేవుని జోక్యంవలననే." మార్గంలో క్రీస్తు సౌలుకు ప్రత్యక్షమైనప్పుడు, సంఘంపట్ల అతనికున్న శత్రుత్వాన్ని భూమి నోరు తెరచి మ్రింగినట్టుగానే ఉంది.

దేవుని కరుణాహస్తపు కాపుదలకు సంబంధించిన ఉదాహరణలను విస్తరించి చెప్పవచ్చు.[14] రోము సంఘాన్ని హింసిస్తున్న సమయంలో, దేవుని కరుణాహస్తపు తోడుకు సంబంధించిన ఉదాహరణలను Henry Swete యిచ్చాడు:

> ఎదురు చూడని (మూలంనుండి) సహాయం వస్తూ ఉండేది; హింసించే చక్రవర్తి మరణం, వాని వెంటవచ్చిన (చక్రవర్తి) యొక్క మారిన పాలసీ, పబ్లిక్ ఫీలింగ్‌లో తటాలున ఏర్పడిన తీవ్రమైన మార్పులు, లేదా సంఘం మీదనుండి జనుల దృష్టిని మళ్లించే సరిక్రొత్త సంభవాలు, సాతాను ప్లానులను అప్పుడప్పుడు చెక్ చేస్తూ ఉంటాయి లేదా కలతపరచుతూ ఉంటాయి.[15]

13నుండి 16 వచనాలవరకు ఒకదాని తరువాత ఒకటిని చూచిన పిమ్మట, వెనుకకు వెళ్లి వాటిని మొత్తంగా చూచే సమయమిది. ప్రతి వివరణ విషయంలో మనం ఏకీభవించినా లేకున్నా, మనం తప్పక దీనిపై అంగీకారానికి వస్తాం: అపవాది ఎంత కఠినంగా ప్రయత్నించినా, అది సంఘాన్ని నాశనం చేయలేదు! సంఘు/రాజ్యము యొక్క స్థాపనను గూర్చి దానియేలు ప్రవచించినప్పుడు, "దానికెన్నటికి నాశనము కలుగదు,"

అది “యుగములవరకు నిలుచును” అని తెలిపాడు (దానియేలు 2:44). ప్రభువైన యేసు తన సంఘాన్ని కట్టుదునని వాగ్దానం చేసినప్పుడు, “పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు” అని తెలిపారు (మత్తయి 16:18).

సంఘము యొక్క మరణ వార్త సిద్ధపరచబడి అవిశ్వాసుల ఫైల్స్‌లో బహు దీర్ఘ కాలంగా వేచియుంది. సంఘము యొక్క చావు దగ్గరపడిందని మాటి మాటికి ప్రకటింప బడుతుంది. “అప్పు తెచ్చుకున్న కాలం మీద సంఘం బ్రతికియున్నట్టు” మళ్లీ మళ్లీ చెప్పబడుతుంది. ఏదియెలాగున్నా, అరువు తెచ్చుకున్న కాలంమీద బ్రదుకుతుంది అపవాదియు వాని అనుచరులునై యున్నట్టు మన లేఖనం ప్రకటిస్తుంది! దేవుని సంఘము లయము కానిది!

సంఘంపై సాతాను చేసే యుద్ధం వాడు ఎన్నడూ గెలువలేనిదై యుంది.

## అపవాది కొన్నిసార్లు గెలిచే పోరు (12:17)

విషాదకరంగా, కొన్నిసార్లు అపవాది పోరును గెలుస్తాడు – సంఘంలోని వ్యక్తిగతమైన సభ్యునికి విరోధమైన యుద్ధం. అవును, సంఘము వ్యక్తిగతమైన సభ్యులతో కూడినదని నేనెరుగుదును – యోహాను ఈ వాస్తవాన్ని బాగుగా ఎరుగును. అయినా, మనం గ్రహించవలసిందేమంటే – సంఘము లయము చేయబడనిదైనా, సంఘములోని సభ్యులు లయపరచబడనివారు కారు. వ్యక్తిగతంగా క్రైస్తవులు గాయపడగల స్థితిలోనే ఉన్నారు. “సంఘము” అనేదానికిని, వ్యక్తిగత సభ్యులకును గల వ్యత్యాసం 17వ వచనంలో ఉంది: “అందుచేత ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని, దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారైన ఆమె సంతానములో[16] శేషించినవారితో[17] యుద్ధము చేయుటకై బయలువెడలి సముద్రతీరమున నిలిచెను.” ఈ లేఖన భాగంలో, “స్త్రీ” సంఘాన్ని సూచిస్తుండగా, “ఆమె సంతానము” క్రైస్తవులు, సంఘ సభ్యులను సూచిస్తుంది.

ఘటసర్పము ఎందుకు అంతగా సంతోషము లేకయున్నదో అనే వివరణను 17వ వచనం పూరిస్తుంది. మగశిశువు తప్పించుకొని పోయినప్పుడు, వాడు కలతచెందాడు. వాడు భూమిమీద పడద్రోయబడినప్పుడు “బహు క్రోధము” గలవాడయ్యాడు (12:12). ఆ స్త్రీకి రెక్కలు వచ్చి ఎగిరిపోయినప్పుడు, వాని క్రోధము అత్యధికమయ్యింది. వరద నీటితో ఆ స్త్రీని ముంచి వేయ జూచినప్పుడు, భూమి నోరు తెరచి వానికి విరోధంగా పని చేసినప్పుడు మరల వాడు ఓడింపబడినవాడయ్యాడు. అది వాడు సహించగలిగిన దానికంటె అధికమయ్యింది. గనుక “మండిపడుతున్నట్టు” వాడు వర్ణింపబడడంలో ఆశ్చర్యం లేదు!

### అపవాది చేసేదేమి

సంఘమంతటిని అపవాది ఎలాగో నాశనం చేయలేదు గనుక, సంఘంలోని సభ్యులను ఒక్కొక్కరిని ఏరుకుంటాడు:[18] “... ఆమె సంతానములో శేషించినవారితో యుద్ధము చేయుటకై బయలువెడలి ...”[19] (17ఎ వ.) ఈ అధ్యాయంలో, క్రీస్తు అసలైన

"సంతానం" మరియు క్రైస్తవులు "ఆమె సంతానంలో శేషించినవారు."[20] క్రీస్తును వెంబడించినవారిని ఆయన సహోదర సహోదరీలు (లూకా 8:21; రోమా 2:29; హెబ్రీయులకు 2:11) అని లేఖనములు సూచిస్తున్నాయి.

"యుద్ధము చేయుటకై" అనే ప్రయోగాన్ని గుర్తించు (17 వ.). అది గెంటే పోటీగాని అల్పమైన పోరుగాని కాదు; మనం పూర్తియైన యుద్ధం గూర్చి మాట్లాడుతున్నాం. మనలను నాశనం చేయడానికి అపవాది వాని వశంలో ఉన్న ఏదైనా చేస్తాడు. యోహాను దినాల్లో, వాడు భౌతికమైన హింసమీద నిగా పెట్టాడు, కడకు క్రైస్తవులను చంపించాడు కూడ. ఏదియెలాగున్నా, సాతాను యుద్ధ పన్నాగంలో, క్రైస్తవులను చంపడమే తన చివరి లక్ష్యం కాదని గుర్తుంచుకో. నమ్మకమైన దేవుని బిడ్డను వాడు చంపినప్పుడెల్లా, ఆ వ్యక్తి యొక్క ఆత్మ దేవుని యొద్దకు తిరిగి వెళ్లి అపవాది సమీపింపలేని స్థాయికి చేరుకుంటుంది. అపవాది యొక్క ఆయుధము "మరణ భయము" (హెబ్రీయులకు 2:15) క్రైస్తవులను భయపెట్టి తమ ప్రభువును వదలుకునేలాగున మరణ భయాన్ని వాడు సాధనంగా వాడుకున్నాడు.

"యుద్ధము చేయుటకై" అనేది భౌతికమైన బాధను లేక మరణాన్ని కలిగించడం కావచ్చు (లేక) కాకపోవచ్చునని నొక్కి చెప్పడానికి యిదంతయు నన్ను నడిపిస్తుంది. భౌతికంగా మనలను నాశనం చేయడమనేది సాతాను యొక్క ప్రాథమిక ఉద్దేశం కాదు. వాని ప్రాథమిక ఉద్దేశం మనలను ఆత్మసంబంధంగా నాశనం చేయడమే. వ్యక్తిగతమైన మన బలము బలహీనతలనేవాటిమీద వాని పోరు తంత్రములు ఆధారపడియుంటాయి. మన నిజమైన బలహీనత ఏదో అపవాదికి తెలుసు (యాకోబు 1:14 చూడు). వాటిని వాడు కొల్లగొట్టతాడు. కొందరు క్రైస్తవులు ఒత్తిడికి లోబడతారు, కొందరు భౌతిక శోధనలకు లోనౌతారు, మరి కొందరు అబద్ధ బోధకు లొంగిపోతారు. "సాతాను మనపై ఏ ఆధిక్యత తీసికొనకుండునట్లు" "వాని తంత్రములను" మనము ఎరుగనివారము కాము (2 కొరింథీయులకు 2:11).

## మనం చేయవలసిందేమి

మనలను నశింపచేయాలనే అపవాది యొక్క బలత్కారాలను వాని దివారాత్రపు దాడులను ఎదిరించడానికి మనం ఏమి చేయాలి? అది కేవలం ప్రభువువారి సహాయంతోనే జరగాలి. తాను పలికినప్పుడు ఎంత యుక్తంగా ఉన్నాయో, నేటికిని మోషే పలుకులు అంతే యుక్తంగా ఉన్నాయి: "భయపడకుడి, వారిని చూచి దిగులుపడకుడి, నీతోకూడ వచ్చువాడు నీ దేవుడైన యెహోవాయే; ఆయన నిన్ను విడువడు నిన్నెడబాయడు" (ద్వితీయోపదేశకాండము 31:6).

మరోవైపు, మనం కేవలం చేతులు ముడుచుకొని కూర్చుంటే ప్రభువే వచ్చి మనకొరకు సమస్తము చేయడు. మన వంతు మనం చేయాలని ఆయన కోరుతున్నాడు. మన పరిచయ భాగంలో, మనం యుద్ధ భూమిలోయున్నట్టు ఎఫెసీయులకు 6వ అధ్యాయాన్ని నొక్కి చెప్పడానికి ఉపయోగించాం: యుద్ధ సమయంలో మనలను మనం ఎలా కాపాడుకొనవలెనో అదే లేఖన భాగం కూడ నొక్కి చెప్పుతుంది:

తుదకు ప్రభువుయొక్క మహా శక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథుల తోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తమును నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరవు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను **ఆత్మ** ఖడ్గమును ధరించుకొనుడి. **ఆత్మ**వలన ప్రతి సమయమునందును ప్రతివిధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ... (ఎఫెసీయులకు 6:10-18).[21]

"విశ్వాసమను డాలు" అనే ప్రయోగానికి ప్రత్యేకమైన శ్రద్ధను చూపు. తన మొదటి పత్రికలో, "దుష్టుని జయించినవారిని" గూర్చి యోహాను మాట్లాడుతున్నాడు (1 యోహాను 2:13); అటు తరువాత, అది ఎలా చేయబడాలో అంటున్నాడు: "లోకమును జయించిన విజయము – మన విశ్వాసమే" (1 యోహాను 5:4బి; 5వ వచనం చూడు).

విజయవంతమైన విశ్వాసాన్ని వ్యక్తపరచడం ఎలాగో ప్రకటన 12 చివరిలో నొక్కి చెప్పబడింది: ఆమె "సంతానము" "దేవుని ఆజ్ఞలు గైకొనుచు[22] యేసునుగూర్చి సాక్ష్య మిచ్చువారుగా" వర్ణించబడ్డారు (17బి వ.). మనము *లోబడవలసిందే* (మత్తయి 7:21; యోహాను 14:21, 23; హెబ్రీయులకు 5:8, 9; 1 యోహాను 2:3). "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ప్రభువు తన శిష్యులకు తెలియజేశాడు (యోహాను 14:15).

పైగా, పర్యవసానమేమైనా, మనం లోబడవలసిందే. ప్రకటన 12:17 "hold" అను పదాన్ని ఉపయోగిస్తుంది: "యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్న." ఏమైనా సరే, మనం దాన్ని పోనియ్యకూడదు. మనం దాన్ని పట్టుకొనే ఉండాలి. ఇది అంత సులభం కాదు. భౌతికమైన యుద్ధంలో ఉండే సిపాయిలు యుద్ధ బాధ్యతనుండి విరామం పొందుతారు, కాని క్రైస్తవులు ఎల్లవేళల దుష్ట శక్తులనుండి "ఎదిరింపబడుతునే" ఉంటారు.

ఓ, దేవునికొరకు పనిచేయుట కష్టము,
లేచి ఆయన భాగమును తీసికొనుటకు
భూమిమీదనున్న ఈ యుద్ధ భూమి,
కొన్నిసార్లు ధైర్యము చెడకూడదు![23]

అది ఎంత కష్టమైనా, "మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము" (హెబ్రీయులకు 10:23). "దేవునియందు నమ్మికయుంచి యున్నాను నేను భయపడను" అని దావీదుతో కలిసి చెప్పుదాం (కీర్తనలు 56:4).

## ముగింపు

ప్రతి పాఠం యొక్క సిద్ధపాటులోని భాగంగా, అనేక యితర పుస్తకాలు చదివాను. 12వ అధ్యాయం మీద W. B. West రిమార్కుల చివరికి నేను వచ్చేసరికి, నేను నవ్వవలసి వచ్చింది. వేర్వేరు వ్యాఖ్యానకర్తలు పుస్తకాలను గంటల తరబడి చదువుతూ వారు నొక్కి చెప్పే కష్టాలను, చిక్కులను చూస్తూ ఉంటే, "ఇది చాల సులభంగా అర్థం చేసికొనే అధ్యాయము" అని West అన్నాడు.[24] "సులభంగా అర్థం చేసికొనే" అనే అనుకూల స్వరం నాకు యిష్టంగా ఉంది. West పోయినంత దూరం నేను వెళ్లలేకపోయాను, మెయిన్ పాయింట్స్ తేటగా ఉన్నాయని నేను సమ్మతిస్తాను:

(1) మనం యుద్ధంలో, నిజమైన యుద్ధంలో ఉన్నాం – బహు కఠినమైన శత్రువుతో యుద్ధంలో ఉన్నాం.
(2) ఆ యుద్ధాన్ని జయించడానికి, మనం చేయగలిగిందంతా చేయాలి.
(3) చివరికి, ప్రభువైన యేసు ద్వారానే మనం జయించగలం.

ఈ అధ్యాయం యొక్క కీలకపు మాటలను ఎన్నడూ మరువకు: "గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు … వానిని [అపవాదిని] జయించియున్నారు" (12:11ఎ).

ముగిస్తుండగా మూడు ప్రశ్నలను అడగాలి: (1) నీవు యుద్ధంలో ఉన్నట్టు నీవు గ్రహించావా? (2) విజయాన్ని సాధించడానికి నీవు చేయగలిగింది చేస్తున్నావా? (3) విశ్వసించి విధేయత చూపడంవలన గొఱ్ఱెపిల్ల రక్తాన్ని నీవు సద్వినియోగం చేసికొంటున్నావా?[25] నీవు ప్రభువునకు లోబడవలసి వస్తే, మరొక రాజుకు దాన్ని కొనసాగనీయ్యకు!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి మరొక పేరు, "విశ్వాసము అగ్ని క్రింద ఉంది." మన విశ్వాసము అగ్ని క్రిందికి తేబడినప్పుడు, మన విశ్వాసం నిజమైయ్యిందో కాదో పరీక్షింపబడుతుంది. మహా ధైర్యశాలులైన కొందరు అగ్ని క్రింద కరిగిపోతారు, భయపడుతుండే కొందరు దాగియున్న ధైర్యాన్ని ఉపయోగించుకొని మహా ధైర్యవంతులౌతారు.

Merrill Tenney మూడు "f" లతో 12వ అధ్యాయాన్ని సంగ్రహం చేశాడు: The Foe (శత్రువు), The Fight (పోరాటం), మరియు The Finish (ముగింపు).[26]

అమెరికాలో "మూడుసార్లు ఓడిపోయిన" అనే ప్రయోగం ఉంది. తరచుగా తప్పు చేయువారిని అణచివేయుటకు రాజ్యాంగ చట్టంలో మూడుసార్లు తప్పు చేసినవానిని చెరసాలకు విచారించకుండానే పంపుతారు. 12వ అధ్యాయంలో అపవాది మూడుసార్లు ఓడిపోయాడు.

## సూచనలు

[1]ఈ పుస్తకంలో ముందుగా కన్పించే “నీ శత్రువుని ఎరుగు” అనే పాఠాన్ని చూడు. [2]మొదటి శతాబ్దంలో సంఘం అనుభవించిన హింసను సర్వే చేయగోరవచ్చు – యింకను వారికి రాబోవు కష్టాలు. [3]ప్రకటన 1 లోని “నాథా, ఎందాక?” అనే పాఠాన్ని చూడు. ఈ పోలికను నీవు పెంచదలచుకుంటే నిర్గమకాండములోని ఫరో తరువాత కాలంలో “ఘటసర్పంగా” సూచింపబడ్డాడు (యెషయా 51:9). [4]గద్ద రెక్కలమీద అనే అలంకారం యెషయా 40:31లో బహు సాధారణమైన భావంతో వినియోగించబడింది. [5]ఈ పాఠంలోని భాగంగా, 40 సంవత్సరాలు అరణ్య ప్రయాణాన్ని రివ్యూ చేయవచ్చు. [6]కష్ట కాలాన్ని సూచించడానికి ముందుగా ఈ వింతైన ప్రయోగం దానియేలులో సూచింపబడింది (దానియేలు 7:25; 12:7). [7]“మనము సరితూగుతామా?” అని ముందుగా ఈ పుస్తకంలో కన్పించే పాఠంలోను, “దేవుని సాక్షులు” అనే పాఠంలోను “3½ సంవత్సరములపై” చర్చను చూడు. [8]14వ వచనంలో “తన చోటికి” అనే ప్రయోగాన్ని గుర్తించు. దేవుని సంకల్పంలోను ఆయన పోషణలోను సంఘానికి ప్రత్యేకమైన “చోటుంది.” [9]సింబల్స్ ఎలా మార్పు చెందుతాయో అది యిక్కడ ప్రదర్శింపబడింది: 12:3లో ఘటసర్పము ఏడు తలలు కలిగియున్నట్టు చిత్రింపబడింది, కాని 15వ వచనంలోనైతే వానికి ఒక్కనోరే ఉన్నట్టు చిత్రింపబడింది. [10]"The bush" అనేది ఆస్ట్రేలియాలో తీరప్రాంత పట్టణాలకు వెలుపట అభివృద్ధి చెందని ప్రాంతం.

[11]నీవు ఈ మెటీరియల్ క్లాసులో ఉపయోగించినట్టయితే, ఈలాటి వరద నీ శ్రోతలకు తెలిసినదానిని ఉదహరించు. [12]క్రైస్తవులపై అపవాది సాగించిన సమస్త దుష్టత్వానికి ఆ వరద నిలిచియుండే అవకాశముంది. [13]ప్రతిచోటనున్న సమస్తము దేవుని ఆధీనంలో ఉన్నది వాస్తవం (కీర్తనలు 148 చూడు). తన ఉద్దేశాలను నెరవేర్చుకొనడానికి ఆయన ఉపయోగించుకొనగలడు. అందునుబట్టి 16వ వచనంలో “భూమి” అనేది అలాటి భావనను తెలియజేసే సింబల్‌గా ఉపయోగింపబడి ఉండవచ్చు. [14]సంఘానికి పరిస్థితులు కష్టంగా కన్పించినప్పుడు, నీ సొంత అనుభవంలోనుండి గాని మీ ప్రాంతంలోని ఉదాహరణలు గాని యివ్వవచ్చు. [15]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 159. [16]“ఆమె సంతానము” అని గ్రీకులో అక్షరార్థంగా ఉంది (KJV చూడు). [17]The KJV has “the remnant” అంది, గ్రీకు (“the rest”) “మిగిలినవారు” అని ఉంది. (NKJV చూడు). [18]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 75నుండి ఈ వాక్యం సేకరించబడింది. [19]12:17ఎ లో “ఆమె సంతానము” అనేదాన్ని నీవు నొక్కి చెప్పవచ్చు. అపవాది యుద్ధము క్రైస్తవులకు మాత్రమే పరిమితి చేయబడింది. క్రైస్తవేతరులతో వాడు పోరాడడం అనవసరం. వారు తన క్యాంపులోనివారే. వారు దాన్ని గుర్తించినా, గుర్తించకపోయినా. క్రీస్తును నమ్మకంగా వెంబడించేవారిని నాశనం చేయడానికి సాతాను నిగా పెట్టుకొనియున్నాడు. [20]“ఆమె సంతానములో శేషించినవారు” అంటే, క్రైస్తవులలో ఏర్పరచబడిన గ్రూపు అని చెప్పడానికి కొందరు వ్యాఖ్యానకర్తలు ప్రయత్నించారు. ఉదాహరణకు, యూదులు దేవుని ప్రత్యేకమైన ప్రజలని యింకను నమ్మేవారు “ఆమె సంతతిలో శేషించినవారు” అంటే, అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారని వారి భావన. ఏదియెలాగున్నా, సందర్భంలో, “దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారందరు” అని సూచింపబడింది.

[21]సాతానును ఎలా తరమాలో ఈ భాగంలో చాల సలహాలున్నాయి. వివరంగా నీవు దాన్ని పరిశీలింపకోరవచ్చు. [22]“ఆజ్ఞలు” అని క్రొత్త నిబంధనలో 17వ వచనంలో ఉన్నవి పది ఆజ్ఞలని – సెవెంత్ డే ఎడ్వంటిస్టులు, వగైరాలు అంటారు. వారు రెండు సత్యాలను విస్మరిస్తారు: (1) మిగిలిన పాత నిబంధనతో పాటు పది ఆజ్ఞలు కూడ సిలువలో మేకులతో కొట్టబడిన సంగతి; (2) పది ఆజ్ఞలు కాక యితర ఆజ్ఞలు కూడ ఉన్నాయని. దీనిమీద చర్చకొరకు Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 280 చూడు. [23]Quoted in Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 63. [24]W. B. West Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 90. [25]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా వాడితే ఒకడు క్రైస్తవుడవ్వడానికి ఏమి చేయాలో, త్రోవ తప్పిన బిడ్డ ఏమి చేయాలో చెప్పు. [26]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 62-64.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. రేగుచున్న ఆత్మసంబంధమైన యుద్ధాన్ని నీవు ఎరిగియున్నావా? ప్రతి ఒక్కరు దాన్ని ఎరిగియున్నారని నీవు తలంచుతావా?
2. ఈ పాఠం ప్రకారం, 12:13-17లోని స్త్రీ ఎవరిని సూచిస్తుంది?
3. యూదుల 40 సంవత్సరాల అరణ్య ప్రయాణాన్ని రివ్యూ చేయి. గద్ద రెక్కలు, పోషింపబడుట, భూమి నెరవిడుచుట అని 12:14, 16లోనివి ఆ కాలంతో ఎలా సంబంధం కలిగి ఉంటాయి?
4. క్షేమకరమైన మన స్థలంలో దేవుడు మనలను పోషించే కొన్ని మార్గములేవి?
5. "తన నోటనుండి వచ్చు నీటి వరదతో" సంఘాన్ని ముంచివేయాలని సాతాను యింకను ప్రయత్నిస్తున్నాడంటే నీవు ఏకీభవిస్తావా?
6. భూమి తన నోరు తెరచుట అనేది – తన ప్రజల పక్షంగా కొన్నిసార్లు తటాలున, ఎదురు చూడనట్టు దేవుడు జోక్యం పుచ్చుకుంటాడనే వాస్తవం ఉదహరిస్తుందని ఈ పాఠం అంటుంది. అలాటి జోక్యానికి సంబంధించి బైబిలు ఉదాహరణలను నీవు ఆలోచింపగలవా? నవీన ఉదాహరణలలో దేనినైనా ఆలోచించగలవా?
7. అపవాది సంఘాన్ని ఎన్నడైనా నాశనం చేయగలడా? ఎందుకు?
8. సాతాను ఎందుకు మండిపడ్డాడు? వ్యక్తిగల క్రైస్తవులను లయపరచుటకు వాడు ఎందుకు ప్రయత్నం చేస్తున్నాడు? నిన్ను నాశనం చేయడానికి వాడు ఎందుకు ప్రయత్నిస్తున్నాడు?
9. "సంఘముగా" అది లయపరచబడనిదైనా, నీవు లయపరచబడవా?
10. నీ వ్యక్తిగతమైన బలహీనతలు అపవాది ఎరుగునా? వాటిని కొల్లగొట్ట వాడు ప్రయత్నిస్తాడా? గనుక నీ బలహీనతలు నీవు ఎరుగుట ప్రాముఖ్యమా?
11. అపవాదిని ఎదిరించడానికి నీవు చేయగలదేమి?
12. మనం చేయగలదంతయు చేసిన పిమ్మట, ప్రభువుమీద ఆనుకొనడం ఎంత ప్రాముఖ్యం?



**ఘటసర్పముచే హింసింపబడుతున్న స్త్రీ (12:13-15)**